# "దుఃఖమంటే?"

రచన: తంగిరాల హనుమంతరావు 'పరదేశి'

సెప్టెంబరు నాలుగోవారం నడుస్తోంది, వర్షాలరోజులు మించిపోయినా. ఆ నాడు రాత్రీ పగలు విధివిరామం లేకుండా, కడవలతో కుమ్మరించి పడుతూ వుంది వాన - రామారావు కేమీ తోచడం లేదు. కిటికీలు తలుపులూ అన్నీ బంధించి కూర్చున్నాడింట్లో - మనస్సు మండుతూంటే కాలం ఎదురీదుతున్నట్లనిపిస్తుంది. - ఒక్కొక్క నిముషం గడవటం దుర్భరమై పోతూంది - కూచోని విసుగెత్తి రామారావు పడుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. అలా వాలాడు మంచంమీద - యింతలోనే ధన్ ధన్ మనిపిస్తూ మిద్దె మెట్లెక్కుతున్నాడు, తమ్ముడు సూర్యం మాటలుపడే కండ్లను తెరిచి చూచాడు. ఆవైపు తలుపు నెట్టుకుంటూ వచ్చాడు - తమ్ముడు లోపలకి. అన్నయ్యా నీకేం పని లేకపోతే సైకిలు తీసికెళతానంటూ జవాబు కెదురు చూస్తున్నాడు సూర్యం. 'పట్ తీసికెళ్ళు' మని చేతితోనే సంజ్ఞచేసి పడుకున్నాడు మళ్ళీ.

యింతలోనే గోడమీద గడియారం వినిపించింది. గంగ్ గంగ్ మని ఆరు శబ్దాలు. రామారావు కనిపించింది. ఏమిటీ విడి ఖైగు? వెంటనే లేచాడు. నిలుచున్నాడు కిటికీ దగ్గర-చూచాడు అప్పుడప్పుడే ఆగింది వర్షం - ఇంట్లో వుంటే ఎవరో ఒకరొచ్చి లేనిపోని సంభాషణలతో విసిగిస్తారేమో అని భయపడ్డాడు.

బయలుదేరాడు పార్కువైపుకు వీధులంతా బురద అలాగే నెమ్మదిగా వెళ్ళి కూర్చున్నాడు. - ఆనాడు పార్కులోకి అడుగు పెట్టింది రామారావొక్కడే! ఎవరొస్తారు యింత వానలో? కూర్చున్నాడు బెంచీమీద తలకు చుట్టుకున్న మఫ్లర్ తీసేశాడు. చల్లగాలి సోకగానే వేడెక్కిన మెదడు కొంత చల్లబడింది. అప్పుడే తిరిగి బుర్రలో ఒక భావం - చిన్న ఆలోచన కదిలింది.

ఒకవేళ యీ చలిదెబ్బకు జలుబుచేసి జ్వరమొచ్చినా ఆఖరకది డబల్ నిమోనియా కానీ, దేశభక్తుల్లా, వీరాధి వీరుల్లా తనొక్కడే సహించి తీరాలి కానీ, 'ఎవ్వర్నీ కూడా తనదుఃఖంలో భాగం పంచుకోటానికి అవకాశమే మాత్రం యివ్వకూడదనుకున్నాడు. కాక మరేమిటి? నిష్కారణంగా తన కోమల హృదయాన్ని నొప్పించిన వాళ్ళకేమధికారముంది. తన బాధలో పాలుపంచుకోటానికి ఆ జబ్బులోనే ఒకరోజు దేవుడు చప్పుడు లేకుండా తీసుకపోతాడు ప్రాణాన్ని — ఆ రోజు ఏడ్చేవాళ్ళందరిలో హేమకూడా వుంటుంది. అప్పుడు కాని తెలిసి రాదు తనెంత విలువగలమనిషో. నన్ను పోగొట్టుకున్న హేమ అప్పుడెలా నిలపిస్తుందో? తను చేసిన పొరపాటుకు ఎంత పరితపిస్తుందో? అదే అసలైన ప్రాయశ్చితం - " అనుకుంటూ ఎంతో సంతోషాన్ని పొందాడు తన కల్పనలోనైనా. ఆక్షణికావేశంలో లేచాడు బెంచీమీదనుంచి. మరో బెంచీమీద కూచున్నాడుపోయి - చల్లగాలి తినడానికి!

కల్పనా జగత్తులో విహరించే రామారావుకు, అర ఫర్లాంగు దూరంలో విధివిరామం లేకుండా నడిచే రైళ్ళ కోలాహలంకూడా వినిపించలే - కానీ శరవేగంతో వచ్చే మద్రాస్ మెయిల్ చప్పుడుకు అదిరి పడ్డాడు - పరిగెత్తే పెట్టెల్లోని వెలుతురు చూచేటప్పటికి తెలుసుకున్నాడు. ఇది మద్రాస్ మెయిల్ అయి వుండాలి, తొమ్మిదిన్నరపైగా అయిపోయింది టైమ్ అని -

తనకు జరిగిపోయిన అన్యాయానికి ప్రతీకారము అలావుంటనేఉంటే మజా అనుకుని సంతోషిస్తూ లేచాడు యింటికి యింటి దోవ పట్టాడు. కానీమార్గం నిర్మానుష్యం మందుకైనా మానవవ్యక్తి కానరాలేదు రెండు వైపులా నిశ్చల భావంతో వెలుగుతున్నాయి విద్యుచ్ఛక్తి దీపాల చుట్టూ కీటకులు వేల తుమ్మెదలు నాట్యం చేస్తున్నాయి ప్రదక్షిణం చేస్తున్నాయి క్రమం తప్పని నక్షత్రాల్లా- కొన్ని పెద్దవి. కొన్ని చిన్నవి- కొన్ని వెనక్కి కొన్ని ముందుకు కొన్ని అటూ కొన్ని యిటూ తిరుగాడుతున్నాయి వలయాకారంగా తమాషా ఏమంటే. ఒకదాని స్పర్శ మరో దానికి లేదు. దేనిమార్గం దానిదే.

ఒక స్థంభాన్ని మరో స్థంభాన్ని సమీపిస్తుంటే మొదటిదాని ఛాయ అనుసరిస్తుంది- రెండో దాని వరకు- ఒక్కొక్క అడుగు ముందుకు సాగే కొద్దీ స్తంభపు నీడకూడా పొడుగవుతూ పోతూంది, మధ్యమధ్య చెట్లనీడలు కింద నీడలతో ఆడుకుంటున్నాయి. వీధిలోపడిన ప్రతిఆకు దీపపు వెలుతురుకు జవాబిస్తున్నది- అనుకుంటున్నాడు రామారావు. మనుష్యుడులేనిచోట కూడా ప్రపంచానికి తీరిక లేదే అని.

మరి నాల్గడుగులు ముందుకేశాడు. యింతలో ఒక తెల్లటి ఛాయ కనిపించింది- పదిగజాల దూరానవుండే వేపచెట్టుకింద. మరి రెండడుగులు వెయ్యగానే పోల్చుకున్నాడు. తెల్లటిచొక్కా తెల్లటి చెడ్డీ వేసుకొని ముందో పళ్ళెం వుంచుకొని కూర్చొనున్నాడు కుర్రాడు. చిన్నప్పుడు, స్నేహితులతో కలిసి వీధిలో అమ్మడానికొచ్చే తినుబండారాలను ఎన్నోసార్లు కొనుక్కుని తిన్నాడు రామారావు. కాని పెద్దయిన తర్వాత వదిలేశాడిలాంటలవాట్లన్నీ అయినా దాదాపు అర్ధరాత్రి సమయంలో, ఎముకలు కొరుకుతుండే చలిలో నిర్మానుష్యమయిన యీ వీధిలో, ఒక చిన్న కుర్రాడు పళ్ళెంచేతబట్టి కూర్చొనివుండడం ఆశ్చర్యమేసింది. అదిగాక ముక్కుపచ్చలారని ఆ పసివాడి వయస్సు, ఆ కాలం రెండూ ఆకర్షించాయి రామారావుని అమ్మడానికొచ్చిన యింత పెద్ద వ్యాపారస్తుడిదగ్గర, చిన్న గుడ్డిలాంతరైనా లేకుండటం మరింత వింతగా కనిపించింది. వెళ్ళాడు దగ్గరకు, పాపడు చలికి మోకాళ్ళలో బుర్ర యిరికించి కూచోనున్నాడు దగ్గరికొచ్చిన రామారావును చూడగానే, లేచొచ్చాయి ప్రాణాలు ఆ కుర్రాడికి. ఎంతో ఆశతో చూచి తలవంచుకున్నాడు.

రామారావు మరింత లోతుగా పరీక్షించాడు పిల్లాడి మొహాన్ని ఎప్పుడూ ఆ వృత్తిలోవుండే వారి చతురత్వమేమీ గోచరించలేదు. అంత హుషారూ కన్పించలేదా అబ్బాయిలో- ఏదో భయపడుతున్నట్టుగా కూర్చొనున్నాడు పళ్ళెంకూడా ఎప్పుడూ పకోడీలను మోసేదిగా కన్పించలే. సాధారణంగా యింట్లో వాడుకునే పళ్ళెంలాగే తోచింది. సరుకుమాత్రం ఏముంది. ఎనిమిది పొట్లాల పకోడీలు గుండ్రంగా తీర్చినట్లు పెట్టివున్నాయి పళ్ళెంలో.

అనుకున్నాడు పాపం రామారావు, ఇంత భీకరమయిన చలిలో మేమిద్దరమే కాబోలు యిల్లు విడిచి వీధిలోవుండేది, అని. మరి కొంచెం దగ్గరగా వెళ్ళాడు. ప్రాణి ప్రాణిలో ఎంత భేదముంది? మనుష్యుల్లో ఎంత తారతమ్యముంది? మనుష్యుల్లో జీవాలున్నా మనుషత్వంలో మాత్రం అన్ని అర్థాలుండటానికి ఆస్కారం లేదు.

దగ్గర నిలుచున్న రామారావును చూచన్నాడు కుర్రాడు,

“తీసుకోండి బాబూ రెండేసి కానులొక్కొక్క పొట్లాం”

నిమిషంసేపు మౌనంగావుండి అడిగాడు రామారావు ‘అన్నీ తీసుకుంటే’

పాపం వేళ్ళతో లెక్కపెడితేనే కాని తెలిసిందికాదు పిల్లాడికి ఎంతచెప్పాలో - ఒక్కొక్కటే లెక్కబెట్టిచెప్పాడు” “పదహారుకాన్లు- కాదు కాదు పావలా” సంభాషణను పొడిగిస్తామని అడిగాడు రామారావు మళ్ళీ “మరేం తక్కువచెయ్యవా” అన్న అమ్మకం కోసం సంతోషించిన కుర్రాడి మొహం ఈ ప్రశ్నతో వెలవెలపోయింది. చెప్పాడు “అమ్మ కోప్పడుతుంది.”

ఈ ప్రత్యుత్తరంతో రామారావు హృదయం ద్రవించింది.

"డబ్బులు అమ్మకే యిస్తావా" అడిగాడు మళ్ళీ.

"అవును అన్నీ అమ్మకే యిస్తానన్నాడు కుర్రాడు.

"అయితే యిచ్చెయ్", అంటూ రుమాలందించాడు అబ్బాయికి—ఎనిమిది పొట్లాలు లెక్కపెట్టి వచ్చీరాని ముడివేసి అందించాడు అబ్బాయి రామారావుకు.

పదహారు కాన్ల పకోడీలు అమ్మడానికి ఇంత చలిలో కూర్చున్న యీ కుర్రాడి యింటిపరిస్థితి ఎంత హీనంగావుందో ? అనుకునేసరికి, ఎక్కడలేని కరుణాపాంగి ప్రవహించింది రామారావు హృదయంలో. జేబులోనుంచి రూపాయి బిళ్ళతీసి పళ్ళెంలో వేశాడు. రూపాయిపడిన శబ్దం ప్రతిధ్వనించింది. రూపాయనే చూస్తున్నాడు కుర్రాడు.

"నా దగ్గిరేం డబ్బులులేవే"

"మీ యిల్లెక్కడ" అడిగాడు రామారావు. ఆలాంటి యింటిని ఒకసారి తప్పకుండా చూడాలనుకున్నాడు.

"ఆ కనపడే సందులోనే" అయితే పద నాకూ అక్కడే కొంచెం పనుంది అంటూ పిల్లవాడి వెంట బయలుదేరాడు రామారావు.

అడిగాడు తెలుసుకుందామని "మీ నాన్న ఏం పనిచేస్తాడు."

"మా నాన్న చచ్చిపోయాడు" జవాబిచ్చాడు కుర్రాడు కొంతసేపు మాట్లాడకుండా నడిచారిద్దరూనూ- మళ్ళీ ప్రశ్నించాడు రామారావు.

"అయితే మీ అమ్మ ఏంజేస్తుంది"

"మా అమ్మ ఆ పెద్ద బాబుగారింట్లో పాచిపని చేసేది—కాని యిప్పుడు ఆ బాబు రావద్దని చెప్పాడుట."

"ఎందుకని"

"అమ్మ మూడు రూపాయలు తీసుకునేది నెలకు, ఆ వెంకటమ్మ రెండు రూపాయలకే చేస్తానందట- అందుకే ఆ పెద్దబాబు భార్య అమ్మను పొమ్మని వెంకడి అమ్మచేత పనిచేయించుకుంటుంది-" అంటూ వెళ్ళగక్కాడు కారణాన్ని పిల్లవాడు.

రామారావు మళ్ళీ మౌనం వహించాడు పిల్లడు పరవాలేదన్నట్టు బురదలో ఖచా,ఖచా తొక్కుకుంటూ పోతున్నాడు. [illegible] కుని నడవటానికి కొంచెం కష్టంగావుంది రామారావుకు; పిల్లవాడి నడకను తగించాలని మళ్ళీ దిగాడు మాటల్లోకి, 'నీకేం చలివేయటంలా ! శరీరానికి మరింత వేడి కలగటానికి నడకను మరింత జోరుచేస్తూ జవాబిచ్చాడు 'లేదు' కునో ప్రశ్న.

'అయితే వెంకటమ్మ అంతకుముందు ఏం చేస్తుండేది'

'వాళ్ళమ్మ ఆడపిల్లలను బాబుల యిళ్ళకుండి బడికి తీసుకెళ్ళి సాయంత్రం కొంగానే ఎవరిళ్లా వాళ్లకిదిగబెట్టుండేది గానీ బడివాళ్లిప్పుడు ఓ బస్సు పెట్టారుమాడూ అందుకే పోయిందాపని.'

ఆ సందు మొదట్లో మునిసిపాలిటీ గుడ్డిలాంతరొకటి వెలుగుతూంది. రెండువైపులా యిళ్లలోనుంచి కొంచెంకొంచెం వెలుతురూ పడుతూంది వీధిలోకి, అందుకే ఎలాగో కొంచానికి కొంచెమైనా దోవ కనబడుతున్నాది.

వీధిచివర ఒక చిన్న పూరిల్లు, సమీపించగానే ఛంగున లోపలికి గంతేశాడుకుర్రాడు. రామారావూ వెంబడించాడు. తొంగిచూచాడు అతికష్టంమీద ఒకమనిషి ఎత్తువుంటే వుండవచ్చునేమో యింటిద్వారం పెద్ద పెద్ద పట్నాల్లో కట్టెలు బొగ్గులు వుంచుకుందుకై కట్టుకునేగదిలా కన్పించింది. లోపల దీపవుబుడ్డి వెలుగుతూంది పొగలు కక్కుతూ ఆ వెలుతురే యింటికంతా కనిపిస్తుంది. ఒక చిన్నచాప, ఒక చిన్నమంచం గోడను నిలబెట్టివున్నాయి. మంచం కోళ్లమీద నాలుగైదు పాతగుడ్డలు వేళ్లాడుతున్నాయి. ఒక కృశకాయురాలు దాదాపు అర్ధశవాకారైనా చవిచూచుంటుంది. మాసికల కోకతో కూర్చునుంది ఒకమూల. కొడుకును చూడగానే ఆశతో అడిగింది అమ్మ.

'ఏం నాయనా, అమ్ముడు పోయినాయా ?

'అవునమ్మా' అంటూ రూపాయి అమ్మచేతికిచ్చి! మిగతా డబ్బులు ఆయనకివ్వాలమ్మా"

'ఎవరికి నాయనా'

'అక్కడ నిల్చొనున్నారమ్మా వీధిలో, అన్నీ ఆయనే తీసుకున్నాడే. నా దగ్గర చిల్లర లేదుగా. అందుకే ఆయన నాతో కూడా వచ్చాడు."

'యిప్పుడెవరిస్తారు నాయనా చిల్లర' అంటూ ఆ చినిగిన వస్త్రంతోనే శరీరాన్ని మరికొంచెం కప్పుకుని "అబ్బాయి, రూపాయి [illegible]

అయ్యగారి కిచ్చేయి- వారిల్లెక్కడో అడిగి కనుక్కో. రేపు వెళ్ళి తీసుకొద్దువుగాని డబ్బులు యిదిగో నాయనా" అంటూ తిరిగి అందించింది రూపాయను పిల్లాడిచేతికి ఆ తల్లి.

పిల్లవాడు రూపాయితో తిరిగివచ్చాడు రామారావుదగ్గిరికి. ఇంతలోనే రామారావు కొంచెం పెద్దగా, ఆ అబ్బాయి అమ్మకుకూడా వినపడాలనే వుద్దేశ్యంతో' "వుంచవయ్యా రూపాయి. తర్వాతనే తీసుకుంటాను చిల్లర" అన్నాడు.

'కాదు బాబు రూపాయి తీసుకెళ్ళండి- రేపు పిల్లాడొచ్చి తీసుకొస్తాడు డబ్బులంటూ' ఎంతో నమ్రతగా జవాబిచ్చింది ఆ అమ్మ.

'పరవాలేదు వుంచండి, ఏగా అబ్బాయికి కొని పెట్టండి నా తరపున ఏమన్నా' అంటూ ఆ స్త్రీ వద్దు వద్దంటున్నా యివతలి కొచ్చేశాడు రామారావు చీకట్లో.

విషాద ఛాయలు విహరిస్తున్న ఆ స్త్రీ వదనం మీద కృతజ్ఞతా భావం ద్యోతకమైంది ఆ క్షణంలో,

రూపాయిని చెంగుకుకట్టి, మూలన పెట్టిన మట్టి ముంతలోని గంజి అన్నాన్ని కంచంలో వేసి ముందు పెట్టింది పిల్లాడికి. తను చేసిన బేరానికి తనే సంతసిస్తున్నాడు పిల్లాడు పొంగిపోతున్నాడు లోలోపల. ముందు పెట్టిన గంజన్నం చూడగానే.

'అబ్బ ఏందమ్మా, నంచుకుందుకు లేదే' అంటూ చిట్లించాడు మోహాన్ని.

బుజ్జగిస్తూ చెప్తూంది తల్లి "వుప్పేశున్నాదిలే నాయనా, తిను మా నాయనకదూ, నువ్వు మంచి వాడివికదూ" అంటూ. కానీ పిల్లవాడికేం రుచించలేదు. కంచం ముందునుంచి వేశాడు. పూటపూటా ఈ పెళ్ళగంజికూడే. నేను తినను పో" అని అంతే కాదు పట్టరాని దుఃఖం వచ్చేస్తుంది బయటికి, రెండు చేతులూ కండ్లమీదికి పోనిచ్చాడు. ఇక ఏడవడమే తరువాయి. ఇంతలోనే తల్లి ఒళ్ళోకి తీసుకుంది. "నా బంగారు నాయనే-ఏడవకూడదమ్మా, పొద్దున్నయుంచి కూలి చేసి తెచ్చాలే మాను, పోస బాబాయి రూపాయి కూడా యిచ్చి పోయ్యాడు. నా వరహాలతండ్రి కదూ" తల్లి మాటలకు బిడ్డడు దుఃఖాన్ని మరిచిపోయాడు.

'అయితే అమ్మా నువ్వు తిన్నావా బువ్వ?'

'నాకిప్పుడేం ఆకలి కాలేదు ముందువ్వు తిను'

బిడ్డ పసితనంచేత ఏడ్చినాయింట్లో ఏముందీ లేందీ ఆమెకు తెలీదూ?

"అమ్మా నువుకూడా తినవే" అంటూ కంచం ముందుకు జరిపాడు. తల్లి వాత్సల్యం వుట్టిపడే కంఠంతో "నువుతిను, పొద్దున్నంతో అలస్యంగా తిన్నాను కదూ నేను యిప్పుడేం ఆకలి కావటము లేదు.'

నాటున ఈ దృశ్యాన్ని చూస్తూ సంభాషణ వింటున్న రామారావ్ మరి వుండలేక పొయ్యాడక్కడ.

నేరుగా యింటికొచ్చేశాడు. అలా కూర్చున్నాడో లేదో, నౌకరొచ్చి చెప్పాడు ముగిరి నలుగిరి పేర్లు "మీ గురించి వాళ్ళంతో సేపు కూర్చొని వెళ్లిపోయారు. బాబూ వంట సిద్ధంగా వుంది" అంటూ నిల్చున్నాడు

"వెళ్లు నా కాకలిలేదు"

ఈ మాట అనగానే జ్ఞాపకమొచ్చింది. ఆ కుర్రాడి తల్లి అన్నమాట "నాకాకలి లేదు నాయనా అని."

మళ్ళీ వచ్చాడు నౌకరు "బాబూ పోనీ పాలైనా పుచ్చుకుంటారా."

"ఏం ఆకలిగాకపోతే పాలుతాగుతారా ఏం? అన్నాడు కోపంగా రామారావు, నౌకరుకేమీ అర్థంకాలేదు బాబుగారివాలకం, వెళ్ళిపోయాడు.

ఆ గుడ్డిదీపపు కాంతిలో చూచిన దృశ్యమే మెదులుతుంది కండ్లముందర మాటిమాటికీ.

ఇంతలోనే తమ్ముడు సూర్యమొచ్చాడు కవరు ఒకటి చేతపట్టుకుని అన్నయ్యా యిదిగో వుత్తరం వదిన పంపించింది నీకు" అంటూ యిచ్చివెళ్ళిపోయాడు.

విప్పాడు వుత్తరాన్ని రామారావు మొదటి వాక్యంలోనే రాశింది సీమ "ఈ జీవితంలో నాకన్నీ దుఃఖాలే అందుకే సృష్టించాడేమో ఆ బ్రహ్మ" అనుంది. పూర్తిగా చదువకుండానే విసిరేశాడు వుత్తరాన్ని

నోటినుంచి వెలువడ్డాయి మాటలు.

"సీమా? అసలుదుఃఖమేమిటో ఏనాడైనా నువ్వే అనుభవించుంటే?"

యిలాంటి ఆకలి దుఃఖాలు జీవితమంతా అనుభవించ వచ్చు కాని..."అనుకొన్నాడు.

[illegible]